విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న డీఐఈవో జగన్‌మోహన్ రెడ్డి

నిమిషం ఆలస్యమైనా నో ఎంట్రీ

- ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి
- ఉదయం 9 గంటలకు పరీక్ష ప్రారంభం
- 45 నిమిషాల ముందు నుంచే పరీక్ష కేంద్రంలోకి అనుమతి
- జిల్లాలో మొత్తం 33,549 విద్యార్థులు.. 56 పరీక్ష కేంద్రాలు
- డీఐఈవో జగన్‌మోహన్ రెడ్డి

కమాన్‌చౌరస్తా, ఫిబ్రవరి 26 : ఇంటర్ పరీక్షలు ఈ నెల 28 నుంచి ప్రారంభమవుతాయని, ఉదయం 9 నుంచి 12 గంటల వరకు పరీక్షలు కొనసాగుతాయని జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి జగన్‌మోహన్ రెడ్డి తెలిపారు. నిర్ణీత సమయానికి ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్షకు అనుమతించమని స్పష్టం చేశారు. జిల్లా కేంద్రంలోని డీఐఈవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఈసీ సభ్యులు ఆంజనేయరావు, రవీందర్ రెడ్డి, కేదారేశ్వర్‌తో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇంటర్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలు రాయవచ్చునని తెలిపారు. జిల్లాలో మొదటి సంవత్సరంలో 16,590 మంది విద్యార్థులు, రెండో సంవత్సరంలో 16,959 మంది విద్యార్థులు మొత్తం 33,549 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నారన్నారు. ఇందుకోసం 56 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. విద్యార్థులను 45 నిమిషాల ముందు నుంచే పరీక్షాకేంద్రంలోకి అనుమతిస్తారని చెప్పారు. విద్యార్థులు తమ హాల్ టికెట్ కళాశాలకు వెళ్లి తీసుకోవాల్సిన అవసరం లేదని, ఆన్‌లైన్ నుంచి సైతం డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద 56 మంది సీఎస్‌లు, 56 మంది డీవోలను నియమించామని చెప్పారు. అలాగే, డీఈసీ స్క్వాడ్, హెచ్‌పీసీ స్క్వాడ్, మూడు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, నాలుగు సిట్టింగ్ స్క్వాడ్ బృందాలు నిరంతరం పరీక్షలను పర్యవేక్షిస్తాయని చెప్పారు. విద్యార్థులకు పరీక్ష కేంద్రంలో అందుబాటులో ఒక ఏఎన్‌ఎం లేదా ఆశ కార్యకర్త ఉంటారని తెలిపారు. జిల్లాలోని పరీక్షా కేంద్రాలు తెలియని వారు ఇంటర్మీడియట్ యాప్ సహాయంతో సరాసరి పరీక్ష కేంద్రానికి వెళ్లేలా లొకేషన్ ఏర్పాటు చేశామని వివరించారు. ఆర్టీసీ, టీఎస్ ఎన్పీడీసీఎల్, ఇతర శాఖల సమన్వయంతో పరీక్షలు సవ్యంగా సాగేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. అలాగే, ఒత్తిడికి లోనయే విద్యార్థులకు టోల్‌ఫ్రీ నెంబర్‌ను అందుబాటులో ఉంచామని, పరీక్షా కేంద్రం విషయంలో అనుమానాలు ఉంటే టీఎస్‌బీఐఈ ఎంసర్వీస్ ద్వారా హాల్ టికెట్ నంబరు లేదా సెంటర్ నంబర్‌తో సెంటర్ లొకేషన్ వివరాలు తెలుసుకోవచ్చని వివరించారు. పరీక్షల్లో ఇన్విజిలేటర్ల కొరత కారణంగా జిల్లా విద్యాశాఖాధికారి సహకారంతో 170 మంది ఉపాధ్యాయుల సేవలను ఉపయోగించుకుంటున్నట్లు చెప్పారు. ఇప్పటికే ఆయా రూట్లలో పరీక్షకేంద్రాలకు ప్రశ్నపత్రాలు చేరుకున్నాయని తెలిపారు.

యూజీడీ.. లీకేజీ

- నగరంలోని లోలెవల్ ప్రాంతంలో రోడ్లపైకి వ్యర్థాలు
- తీవ్ర దుర్వాసనతో స్థానికుల అవస్థలు
- పట్టించుకోని బల్దియా అధికారులు

కార్పొరేషన్, ఫిబ్రవరి 26: నగరంలోని కొన్ని ప్రాంతాల్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నుంచి లీకేజీలు పెరుగుతుండడంతో స్థానిక ప్రజలు అవస్థలు పడుతున్నారు. నగరపాలక సంస్థ అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నగరంలో లోలెవల్ ప్రాంతంలోని కాపువాడ, మారుతీనగర్ తదితర ప్రాంతాలను అండర్ గ్రౌండ్ డ్రైనేజీతో గతంలోనే అనుసంధానం చేశారు. ఈ డ్రైనేజీ వ్యర్థాలు ఎస్‌టీపీ కేంద్రానికి వెళ్తాయి. అయితే గత 20 రోజుల క్రితం కాపువాడ, మారుతీనగర్ లోని పలు వీధుల్లో ఈ అండర్ గ్రౌండ్ డ్రైనేజీలో వ్యర్థాలు నిలిచిపోవడంతో ఆయా చాంబర్ల నుంచి మురుగు నీరు బయటకు వస్తున్నది. ఫలితంగా దుర్వాసన రావడంతో పాటు రోడ్డుపై మురుగు నీరు చేరడంతో నడిచేందుకు సైతం తీవ్ర ఇబ్బందులు తప్పడం లేదని స్థానికులు చెబుతున్నారు.

మానవ వ్యర్థాల లీకేజీలతో అవస్థలు

అండర్ గ్రౌండ్ డ్రైనేజీలోకి ఆయా ప్రాంతాల్లోని ఇండ్ల నుంచి వ్యర్థాలు వెళ్లేలా పైపులైన్లతో అనుసంధానం చేశారు. కాగా, గతంలోనూ లీకేజీలు అయినప్పటికీ ఫిర్యాదు చేసిన వెంటనే స్పందించి అధికారులు చర్యలు తీసుకుంటూ వస్తున్నారు. అయితే ఇటీవల కాలంలో ఈ లీకేజీల విషయంలో నిర్లక్ష్యం చూపుతున్నారన్న విమర్శలు వస్తున్నాయి. ముఖ్యంగా మరుగుదొడ్ల నుంచి వస్తున్న పైపులైన్లు చాంబర్ల వద్ద లీకవుతుండడంతో నీరంతా రోడ్లపైకి చేరుతున్నది. ఆ రోడ్లపై నుంచి వాహనాలు వెళ్లినప్పుడు నీరంతా రోడ్డు వైపుగా ఉన్న ఇళ్ల గోడలు, ర్యాంపులపై పడుతున్నదని స్థానికులు చెబుతున్నారు. దీంతో పాటు దుర్వాసన కూడ వస్తుండడంతో అవస్థలు తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ డ్రైనేజీల్లో క్లీనింగ్ చేయడానికి నగరపాలక సంస్థ ప్రత్యేకంగా జెట్టీ వాహనాలను వినియోగిస్తున్నది. కాగా, 15 రోజులుగా ఈ లీకేజీల విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకుపోతున్నా స్పందించడం లేదని కార్పొరేటర్ నేతికుంట యాదయ్య తెలిపారు. డివిజన్‌లో తీవ్ర ఇబ్బందులు వస్తున్నాయని, పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.

30వ డివిజన్‌లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నుంచి లీకవుతున్న వ్యర్థాలు

ఎకరం ఎండినా ప్రభుత్వానిదే బాధ్యత

- చివరి ఆయకట్టు వరకు నీళ్లందించాలి
- మాపై కోపంతో రైతులను ఇబ్బంది పెట్టొద్దు
- హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి హితవు

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి

హుజూరాబాద్ టౌన్, ఫిబ్రవరి 26: రైతుల పంట పొలాలకు చివరి ఆయకట్టు వరకు నీళ్లందించాలని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం ఆయన కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ పట్టణంలో విలేకరులతో మాట్లాడారు. అసెంబ్లీ సమావేశాల్లో హుజూరాబాద్ నియోజకవర్గంలో చివరి ఆయకట్టు వరకు పొలాలకు నీరందించాలని కోరడంతో సంబంధిత మంత్రి తనతో నీళ్లందిస్తామని చెప్పారని గుర్తు చేశారు. అయితే, ఇప్పటివరకు అందకపోవడం చాలా బాధాకరమన్నారు. తమపై కోపంతో రైతులను ఇబ్బంది పెట్టొద్దని కోరారు. ఎకరం ఎండిపోయినా ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో చివరి ఆయకట్టు వరకు నీళ్లందించక పోవడం బాధాకరమని, సంబంధిత మంత్రులకు చెప్పినా పట్టించుకోకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు కష్టపడి వ్యవసాయం చేసుకుంటారని, తమను రాజకీయంగా ఎదుర్కోవాలి కానీ, రైతులను ఇబ్బంది పెట్టవద్దని హితవు పలికారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు రైతులకు నీళ్ల ఇబ్బంది ఉండేది కాదని గుర్తు చేశారు. పొలాలకు నీరందించకపోవడం చూస్తే స్థానిక మంత్రులు, అధికార పార్టీ నాయకుల పనితీరు ఎలా ఉందో అర్థం చేసుకోవాలని ఎద్దేవా చేశారు. నీరందించకపోతే హుజూరాబాద్ నియోజకవర్గంలో ఎలా తిరుగుతారో చూస్తామని, హుజూరాబాద్ ప్రజలంటే ఏంటో కాంగ్రెస్ ప్రభుత్వానికి చూపిస్తామని హెచ్చరించారు. ఇప్పటికైనా పంట పొలాలకు చివరి ఆయకట్టు వరకు నీళ్లందించాలని డిమాండ్ చేశారు.

ప్రజావాణి ఫిర్యాదులు పెండింగ్‌లో పెట్టొద్దు

- కలెక్టర్ పమేలా సత్పతి

దరఖాస్తులు స్వీకరిస్తున్న కలెక్టర్ పమేలా సత్పతి

కలెక్టరేట్, ఫిబ్రవరి 26 : సుదీర్ఘ కాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలపై ప్రజావాణికి వచ్చే ఫిర్యాదులను పెండింగ్‌లో పెట్టకుండా, సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న ఆమె జిల్లా నలుమూలల నుంచి వచ్చిన 225 మంది నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రజల వినతులపై చేపట్టిన చర్యలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. ప్రజావాణి దరఖాస్తుల నమోదుకు ప్రత్యేక రిజిస్టర్ వాడాలని ఆదేశించారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిలో పాల్గొనేందుకు అన్ని ప్రభుత్వ విభాగాలకు చెందిన జిల్లా, మండల, మున్సిపల్ అధికారులు విధిగా హాజరుకావాలన్నారు. అనంతరం హాఫ్ మారథాన్ పోటీలకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కలెక్టర్‌తో పాటు డీఆర్‌వో, ఆర్‌డీవో, మున్సిపల్ కమిషనర్, సీపీవో, తదితరులు పాల్గొన్నారు.

సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

తెలంగాణచౌక్, ఫిబ్రవరి 26: వచ్చే నెల 3న నగరంలోని ఇందిరా భవనంలో బీసీ కుల సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించనున్న మంత్రి పొన్నం ప్రభాకర్ సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మహాత్మా జ్యోతిబా పూలే బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాచకొండ సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ కోరారు. నగరంలోని బీసీ సంఘ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన జిల్లా స్థాయి బీసీ సంఘాల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో బీసీ కుల సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొనాలని కోరారు. నాయకులు రాజు, రాకేశ్, ప్రశాంత్ పాల్గొన్నారు.

బల్దియా అంచనా బడ్జెట్ సిద్ధం

- రూ.577.52 కోట్లతో రూపకల్పన
- మార్చి 6న బడ్జెట్ సమావేశం

కార్పొరేషన్, ఫిబ్రవరి 26: కరీంనగర్ నగరపాలక సంస్థ 2024-25 ఆర్థిక సంవత్సరానికి గానూ రూ.577.52 కోట్ల అంచనాతో భారీ బడ్జెట్‌ను సిద్ధం చేసింది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి రూ. 442.55 కోట్లతో అంచనా బడ్జెట్ రూపొందించగా, ఈ ఆర్థిక సంవత్సరానికి ఏకంగా రూ. 135 కోట్ల అంచనాలను పెంచి మరి బడ్జెట్‌ను రూపొందించడం గమనార్హం. కరీంనగర్ నగరపాలక సంస్థ బడ్జెట్ సర్వసభ్య సమావేశాన్ని మార్చి 6న నగరపాలక సంస్థ కార్యాలయంలో కౌన్సిల్ హాల్‌లో మేయర్ సునీల్‌రావు అధ్యక్షతన నిర్వహించనున్నారు. ఈ మేరకు బడ్జెట్ కాపీలను పాలకవర్గ సభ్యులకు పంపిణీ చేశారు. అయితే తాజా అంచనా బడ్జెట్‌లో నగరపాలక సంస్థకు అత్యధికంగా గ్రాంట్ల రూపంలోనే సుమారు రూ. 488 కోట్లు వస్తాయని అంచనా వేయడం విశేషం. గతేడాది గ్రాంట్ల రూపంలో రూ. 541 కోట్లు వస్తాయని అంచనా వేయగా, రూ.357కోట్లు వచ్చాయి. గతేడాది స్మార్ట్‌సిటీ పథకం, రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రత్యేకంగా నిధులు వచ్చాయి. ఈ ఆర్థిక సంవత్సరం కూడా నగరపాలక సంస్థకు రూ.200 కోట్ల మేర నిధులు విడుదల చేయాలని నగర మేయర్ సునీల్‌రావు ఇప్పటికే పలుమార్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. దీనిని పరిగణనలోకి తీసుకొని ఈ స్థాయిలో అంచనాలు వేసినట్లు తెలుస్తోంది. నగరపాలక సంస్థకు వచ్చే ఆదాయంలో నాన్ ప్లాన్ గ్రాంట్ల రూపంలో రూ. 225 కోట్లు, ప్లాన్ గ్రాంట్ల రూపంలో రూ. 140 కోట్లు, ఇతర నిధులు రూ. 122 కోట్లు వస్తాయని అంచనా వేయగా.. ఆస్తి పన్నుల ద్వారా రూ. 38.52 కోట్లు, టౌన్ ప్లానింగ్ విభాగం ద్వారా రూ. 27.35 కోట్లు వస్తాయని భావిస్తున్నారు. నగరపాలక సంస్థకు చెందిన వాణిజ్య సముదాయాల ద్వారా రూ.7.07 కోట్లమేర ఆదాయం వస్తుందని అంచనా వేశారు.

వేతనాలకే అత్యధిక వ్యయం

నగరపాలక సంస్థ బడ్జెట్‌లో ప్రణాళిక, ప్రణాళికేతర నిధులను అభివృద్ధి కోసం భారీగా వ్యయం చేస్తుండగా.. అనంతరం అత్యధికంగా కార్మికుల వేతనాల కోసమే వెచ్చిస్తున్నారు. నగరపాలక సంస్థలో కార్మికుల వేతనాల కోసం రూ. 35.65 కోట్లు కేటాయించారు. అలాగే పారిశుధ్య వాహనాల నిర్వహణ కోసం ఏకంగా రూ. 12.10 కోట్లు, కరెంటు బిల్లుల కోసం రూ. 6.14 కోట్లు, హరితహారం కోసం రూ. 8.54 కోట్లు, పరిపాలన ఖర్చుల కోసం రూ. 8.06 కోట్లు కేటాయించారు. బలహీన వర్గాల ప్రాంతాల అభివృద్ధి కోసం రూ. 3.90 కోట్లు కేటాయించారు.

డీలర్లు లైసెన్స్ వివరాలు ఆన్‌లైన్ చేసుకోవాలి

శంకరపట్నం, ఫిబ్రవరి 26: డీలర్లు ఈ నెల 29లోగా తమ లైసెన్స్‌ల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఆర్ శ్రీనివాస్ తెలిపారు. సోమవారం ఎరువులు, పురుగు మందుల విక్రయదారులకు రైతు వేదికలో శిక్షణ సమావేశం నిర్వహించారు. ఆన్‌లైన్ చేయని దుకాణాదారుల లైసెన్స్‌లు చెల్లవని ఆయన తెలిపారు. దుకాణాదారులు వెంటనే సంబంధిత పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో దుకాణాదారులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-319443-AII
PLOT FOR SALE

★హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ, బాటసింగారం, శ్రీమిత్ర, జనచైతన్య, మౌంట్ ఒపేర, గ్రీన్ సిటీ, సుచిరిండియాలో ప్లాట్లు కొనబడును. నో Brokrs. 9553973999 / 6303049720.
NT-313892

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నూతన కమిటీ ఎన్నిక

చొప్పదండి, ఫిబ్రవరి26: ఆర్నకొండ మత్స్యపారిశ్రామిక సహకార సంఘం నూతన కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. సీనియర్ ఇన్‌స్పెక్టర్ డీ వనజ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల్లో అధ్యక్షుడిగా కోమళ్ల రాజేశం, ఉపాధ్యక్షుడిగా కూన స్వామి, కార్యదర్శిగా మడిగల మహేశ్, కార్యవర్గ సభ్యులుగా చీకట్ల అనిల్‌కుమార్, చీకట్ల సతీశ్, సాధ మల్లేశం, దయ్యాల సురేశ్, చీకట్ల శంకరయ్య, చీకట్ల భీమయ్య ఎన్నికయ్యారు.

సీసీరోడ్డు పనుల ప్రారంభం

సైదాపూర్, ఫిబ్రవరి26: మండలకేంద్రంలోని వెన్కెపల్లిలో ఈజీఎస్ నిధులు రూ. 20లక్షలతో చేపట్టనున్న సీసీరోడ్డు నిర్మాణ పనులను సోమవారం గ్రామ ప్రత్యేకాధికారి విజేందర్‌రావు భూమిపూజ చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ జంపాల సంతోష్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు దొంత సుధాకర్, నాయకులు పాల్గొన్నారు.

కేంద్ర వైఖరిపై నిరసన

తెలంగాణచౌక్, ఫిబ్రవరి26: మద్దతు ధర కోసం ఢిల్లీ సరిహద్దులో శాంతియుతంగా ఉద్యమం చేస్తున్న రైతుల పట్ల కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఖండిస్తూ కమ్యూనిస్టు సంఘాల ఆధ్వర్యంలో సోమవారం తెలంగాణ చౌక్ వద్ద కండ్లకు నల్లరిబ్బన్ కట్టుకొని నిరసన ప్రదర్శన చేపట్టారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్‌కుమార్ మాట్లాడారు. కార్మిక, కర్షకుల ప్రయోజనాలను విస్మరించిన బీజేపీకి ప్రజలు రానున్న ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు పొనగంటి కేదారి, బోయిని అశోక్, బుచ్చన్నయాదవ్, మహేందర్, తిరుపతి, యుగేంధర్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

గంగాధర, ఫిబ్రవరి 26 : రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో మధురానగర్ విన్నర్స్ ఎడ్జ్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపి పతకాలు సాధించారు. పాఠశాల విద్యార్థి అభినందన్‌రెడ్డి బంగారు, కృతిశ్రీ, సిరిచందన, హర్షవర్ధన్‌రెడ్డి, మణిదీప్ వెండి, కృతికరెడ్డి, వైష్ణవి, అద్నాన్ కంచు పతకాలు సాధించారు. విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ మల్లయ్య, కరాటే మాస్టర్ శేఖర్, ఉపాధ్యాయులు అభినందించారు.

'బ్లూబెల్స్' వార్షికోత్సవ సంబురం

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ రఘోత్తం రెడ్డి

కమాన్‌చౌరస్తా, ఫిబ్రవరి 26 : జిల్లా కేంద్రంలోని బ్లూబెల్స్ పాఠశాల 10వ వార్షికోత్సవాన్ని జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో సోమవారం సాయంత్రం అట్టహాసంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని టీచర్స్ ఎమ్మెల్సీ కూర రఘోత్తం రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. ప్రతి విద్యార్థికీ బాల్యం ఒక మధుర జ్ఞాపకమని, ఇలాంటి కార్యక్రమాలు వారికి ఎప్పటికీ గుర్తుండి పోతాయని పేర్కొన్నారు. ఇక్కడ విద్యాసంస్థల చైర్మన్ జంగ సునీతామనోహర్‌రెడ్డి, కార్పొరేటర్ కాసర్ల ఆనంద్, కే శ్రీనివాస్, తిరుపతి రెడ్డి, గోపాల్ రెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు ఉన్నారు.

బల్దియా వాణిజ్య షెట్టర్లకు దరఖాస్తుల స్వీకరణ

కార్పొరేషన్, ఫిబ్రవరి 26: కరీంనగర్ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్మించిన వాణిజ్య షెట్టర్ల కోసం నగరంలోని వీధి వ్యాపారుల నుంచి మార్చి 4 వరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు రెవెన్యూ ఆఫీసర్ ఆంజనేయులు తెలిపారు. నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ప్రభుత్వ దవాఖాన గోడను ఆనుకొని 126 షాపులు, విద్యానగర్‌లోని శాతవాహన యూనివర్సిటీ వద్ద 25 షాపులను నిర్మించారు. వీటిని వీధి వ్యాపారులకు అద్దెపై కేటాయించనున్నారు. ఆసక్తి ఉన్నవారు రూ.100 ఫీజు చెల్లించి నగరపాలక సంస్థలో దరఖాస్తు పొందాలని సూచించారు. పూర్తి వివరాలతో దరఖాస్తును నింపి మార్చి 4 సాయంత్రం 4 గంటల్లోగా అందజేయాలని పేర్కొన్నారు. మార్చి 5న కలెక్టరేట్ ఆడిటోరియం లాటరీ పద్ధతిలో షెట్టర్లను కేటాయిస్తామని తెలిపారు.

కార్మిక చట్టాలను అమలు చేయాలి

తెలంగాణచౌక్, ఫిబ్రవరి 26: రాష్ట్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను అమలు చేయాలని తెలంగాణ లేబర్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్ డిమాండ్ చేశారు. ఆ సంఘం 5వ ఆవిర్భావ దినోత్సవాన్ని సోమవారం ప్రెస్ భవనంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కనీస వేతనాల చట్టాలను సవరించి కార్మికులకు సరైన వేతనాలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆల్ ఇండియా ఉమెన్స్ రైట్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షురాలు జంగా అపర్ణ, జిల్లా కార్మిక సంఘాల చైర్మన్ కన్నం లక్ష్మణ్, పీడీఎస్‌యూ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు అంగిడి కుమార్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బొంకూరి రాములు, ఆల్ భవన నిర్మాణ ప్లంబర్ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు జంగా కొమురయ్య పాల్గొన్నారు.

సమ్మక్క జాతర ఆదాయం రూ. 9 లక్షలు

శంకరపట్నం, ఫిబ్రవరి 26: కేశవపట్నం సమ్మక్క-సారలమ్మ జాతర సందర్భంగా మొత్తం రూ. 9,26,890 ఆదాయం సమకూరినట్లు జాతర కమిటీ చైర్మన్ గుర్రం స్వామి, ఈవో మారుతీరావు వెల్లడించారు. ఇందులో హుండీ ద్వారా రూ. 4,80,906 ఆదాయం వచ్చినట్లు తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో దేవాదాయ శాఖ జిల్లా సహాయ కమిషనర్ కార్యాలయ పర్యవేక్షకుడు సత్యనారాయణ సమక్షంలో అధికారులు, జాతర కమిటీ సభ్యులు హుండీల సీళ్లను తెరిచి లెక్కించారు. కార్యక్రమంలో సీఐ సంతోష్‌కుమార్, జాతర కమిటీ చైర్మన్, సభ్యులు, పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఆర్.జి.రావు (రుక్మిణి గోపాలరావు ఎడ్యుకేషనల్ ట్రస్టు)
ప్రవేశ ప్రకటన
10వ తరగతి తరువాత పేద మరియు మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులకు బంజారా హిల్స్ లో ఇంటర్ కోచింగ్ ఇస్తూ ఇంజినీరింగ్ ఫౌండేషన్ తరగతి మళ్లీ మరియు (అర్హులైన & మార్కులు 2021-23) వృత్తివిద్య మరియు ఆర్టు విద్యార్థులకు ప్రొఫెషనల్ Courses (NEET, IIT-JEE, CAT, GATE, Civil Services Exams) అర్హత కలిగిన విద్యార్థులకు వసతి సౌకర్యం అందించబడుతుంది. నిత్య రుచి రుచులతో కూడిన విద్యార్థులకు ఉచిత భోజనం చేసి మంచి విద్యార్థులను తీర్చిదిద్దే శ్రీ లోక సమ్మేళన రావు గారు వేద విద్యార్థుల ఆంగ్లాన్ని మరియు ప్రసంగాన్ని మరియు ఆరోగ్యం మంచి ప్రమాణాన్ని పాటిస్తారు. రిజిస్ట్రేషన్ చివరి తేదీ 05.04.2024.
Ph.No.9154889737, Email rgel@luryaglobalschool.com మరిన్ని వివరాలకు వెబ్ లింక్ ద్వారా https://forms.gle/ok0fphhDNNACZUxi6 సంప్రదించండి వివరాలు తెలుపగలరు. అర్హత కలిగిన వారికి ప్రవేశ పరీక్ష ద్వారా ఎంపిక చేయబడుతుంది. ఈ మంచి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని విజ్ఞప్తి.
Sd/- Chairman, RG Rao Educational Trust, Hyderabad.

ఆరు గ్యారెంటీల అమలుకు కృషి చేయాలి

వీణవంక, ఫిబ్రవరి 26: ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల అమలుకు కృషి చేయాలని ఎంపీపీ ముసిపట్ల రేణుక-తిరుపతిరెడ్డి అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కో ఆప్షన్ మెంబర్ హమీద్, ఘన్ముక్ల ఎంపీటీసీ సంజీవరెడ్డి వివిధ సమస్యలను సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. ఎంపీపీ ముసిపట్ల రేణుక మాట్లాడుతూ, తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ హయాంలో మండలం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. ఐదు సంవత్సరాలుగా మండలాభివృద్ధికి సహకరించిన ప్రజాప్రతినిధులు, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ తిరుమల్‌రావు, ఎంపీవో ప్రభాకర్, ఎంపీటీసీలు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు

చిగురుమామిడి, ఫిబ్రవరి 26: రాబోయే వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలని ఎంపీపీ కొత్త వినీతా శ్రీనివాస్ రెడ్డి సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో అన్ని గ్రామాల ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీపీ మాట్లాడుతూ, గ్రామాల్లో వాటర్ లీకేజీలు లేకుండా చూడాలని, నీరు వృథాగా పోకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతి ఇంటికి నీరు అందించేలా అధికారులు గ్రామాల వారీగా ప్రణాళికలు రూపొందించాలన్నారు. సమావేశంలో వైస్ ఎంపీపీ బేతి రాజిరెడ్డి, ఎంపీడీవో మధుసూదన్, తహసీల్దార్ నరేందర్, ఏవో రంజిత్ కుమార్, మండల పశు వైద్యాధికారులు శ్రీధర్, శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీలు, గ్రామ ప్రత్యేకాధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

మత్స్యగిరీంద్రుడి ఆలయ అభివృద్ధికి కృషి

శంకరపట్నం, ఫిబ్రవరి 26: కొత్తగట్టు శ్రీమత్స్యగిరీంద్రస్వామి ఆలయ అభివృద్ధికి మరింత కృషి చేస్తానని ఎంపీ బండి సంజయ్‌కుమార్ హామీ ఇచ్చారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం రాత్రి ఆయన స్వామి వారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా వేద పండితులు పూర్ణకుంభం, ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఎంపీ నిధుల నుంచి అద